జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 11-8-2025 పేజీలు : 6

# గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు

- ప్రతీ గడపగడపకు సంక్షేమ ఫలాలు
- మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం - స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించండి
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి), ఆగస్టు 10:** పెద్దపల్లి మండలం అప్పన్నపేట, బొంపల్లి, మేరపల్లి గ్రామాల్లో ఆదివారం రూ.1 కోటి 10 లక్షల నిధులతో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీలు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల తోపాటు మహిళా సంఘ భవనం, అప్పన్నపేటలో కామన్ సర్వీస్ సెంటర్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు.ఆయా గ్రామా ల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి, ఇళ్ల నిర్మాణాలకు ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్తగా రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయా ణం, రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ, రూ.5వందలకే గ్యాస్ సిలిండర్, సన్న వడ్లకు రూ. 500 బోనస్, ఇసుక సులభతరం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ముంగిటకు తీసుకు వచ్చినట్టు చెప్పారు. తమ సేవలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాను, కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అరె సంతోష్, సందవేణి రాజేందర్, చింతపండు సంపత్, కాలబోయిన మహేందర్,నుగుల్లా మల్లయ్య,ఏడ్లి శెంకర్,బొంకురి అవినాష్,ముత్యాల నరేష్,జెడల రాజు,వేరేశం, రాజు,శ్రీనివాస్, శ్రీకాంత్ శ్రీనివాస్, నరేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదవారి ఆత్మ గౌరవానికి ప్రతీక

# రేషన్ కార్డు..

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం - రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- ఎల్లారెడ్డిపేట మండలంలోని లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు10 (ప్రజాజ్యోతి)** రేషన్ కార్డు అనేది ప్రతి పేదవారికి ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని సాయిమణికంఠ గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ వెల్లడించారు.వీటి ద్వారా పేదలకు ప్రతి నెల రేషన్ అందుతుందన్నారు. మండలంలో నూతనంగా 1494 కొత్త కార్డులు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో 2999 మంది కుటుంబ సభ్యుల పేర్లను అదనంగా నమోదు చేసి అందిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు మొత్తం 20838 రేషన్ కార్డులు ఉన్నాయని వెల్లడించారు. ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా ముఖ్యమైన, కీలక డాక్యుమెంట్ అని తెలిపారు.

మిగతా 2లో...







# 24 గంటల్లోనే దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

- నిందితుడిని అరెస్ట్ చేసి, సొత్తును స్వాధీనం
- సీసీ కెమెరాల ప్రాముఖ్యతను చాటిచెప్పిన ఘటన
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ పిలుపు

5



# బీసీలను నమ్మించి మోసం చేశారు

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- ఎస్సారెస్పీ లో 55టీఎంసీ ల నీళ్లు మాత్రమే ఉన్నాయి
- బిసి రిజర్వేషన్ సభ ఈ ఆగస్టు 14 నాడు కరీంనగర్ లో జరగనుంది

5 లో..

# పేదవారి ఆత్మ గౌరవానికి ప్రతీక రేషన్ కార్డు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం**

**రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**

**ఎల్లారెడ్డిపేట మండలంలోని లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు10 (ప్రజాజ్యోతి)** రేషన్ కార్డు అనేది ప్రతి పేదవారికి ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని సాయిమణికంఠ గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ వెల్లడించారు.వీటి ద్వారా పేదలకు ప్రతి నెల రేషన్ అందుతుందన్నారు. మండలంలో నూతనంగా 1494 కొత్త కార్డులు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో 2999 మంది కుటుంబ సభ్యుల పేర్లను అదనంగా నమోదు చేసి అందిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు మొత్తం 20838 రేషన్ కార్డులు ఉన్నాయని వెల్లడించారు. ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా ముఖ్యమైన, కీలక డాక్యుమెంట్ అని తెలిపారు. ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. ప్రతి లబ్ది దారుడు రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారిని శ్రీలత, బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సవేరా బేగం, వైస్ చైర్మెన్ గుండా డి రాంరెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూత శ్రీనివాస్ గౌడ్,ఎల్లారెడ్డిపేట మండల డిప్యూటీ తహసిల్దార్ మురళీ కృష్ణ, స్థానిక కాంగ్రెస్ పార్టీనాయకులు, సంబంధిత రెవెన్యూ అధికారులు,రేషన్ డీలర్లు, రేషన్ కార్డుల లబ్ధిదారులు,పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశాయిపేటలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



**చొప్పదండి, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండలం దేశాయిపేటలో ఆదివారం గ్రామ ఇంచార్జి మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, గ్రామశాఖ అధ్యక్షుడు పెరుమాండ్ల శేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నా మన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధిని జోడు గుర్రాలుగా పరుగులు పెట్టిస్తున్నామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ డైరెక్టర్ పెరుమాండ్ల రవి, మాజీ సర్పంచ్ జక్కయ్య, మాజీ ఎంపిటిసి తిరుపతి, హన్మంత రెడ్డి, మోహన్ గౌడ్, క్రిష్ణ,పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మావురపు రాములు, కడారి శంకర్, ఎన్నం మనోహర్, అనుమల్ల సత్యం, దూస కైలాసపతి, బండారి రాజేష్, కళ్యాణపు శ్రీనివాస్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేశ్, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, ఎన్నం మునీందర్, చిలుముల స్వప్న, గర్శకుర్తి సునీత, గోస్కుల కొమురెల్లి, కూకట్ల రాజేష్, ఒరుగల రమేష్, వెల్మ కృష్ణారెడ్డి, కొత్తూరు అజయ్, ఎరుకల.పరశు రాములగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి రైతు మృతి..

**సుద్దాల గ్రామంలో విషాదం**



**కోనరావుపేట: ఆగస్టు. 10(ప్రజాజ్యోతి)** ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ఓ రైతు మృతి చెందిన సంఘటన కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.గ్రామానికి చెందిన కుంటెల్లి రామస్వామి (45) స్థానికంగా వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో వ్యవసాయ బావి వద్ద కరెంటు నడవడం లేదని ఆదివారం మధ్యాహ్నం రామస్వామి పొలానికి వెళ్ళాడు.ఎంత సేపటికి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సాయంత్రం పొలం వద్దకు వెళ్లి చూడగా బావి వద్ద అంచు ప్రక్కన గల గడ్డ జారినట్లు ఉండడంతో బావిలో చూడగా రామస్వామి శవమై పైకి తేలి ఉన్నాడు. విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. శవాన్ని పైకి తీసి పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య కొమరవ్వ, కుమారుడు అరవింద్ ఉన్నారు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# నేతాజీ సేవా సమితి స్థాపన



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సామాజిక సమరసత, విద్యా ప్రోత్సాహం, నిరుపేదలకు చదువు భరోసా, దుఃఖితులకు ఆదరణ, వైద్య సహాయం వంటి విభిన్న రంగాలలో సేవలందించాలనే లక్ష్యంతో నేతాజీ సేవా సమితి అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్మీ జవాన్ శ్రీనాధ్ గారిని సన్మానించారు.

**సమితి పదవులు:** అధ్యక్షుడు: చెట్కూరి దినేష్ ఉపాధ్యక్షులు: షేక్ వాజీద్, మందటి రాము, కొలనూరి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శులు: మందటి భాను, బుర్రవేని ప్రవీణ్, అజ్మీరా విశ్వనాథ్, కోశాధికారులు: కోడిముంజ అంజి, వంగ శ్రీనివాస్, శెనిగరపు శ్రీనాధ్, షేక్ అన్వర్

**వ్యవస్థ విభాగం సభ్యులు:** మరవేని రంజిత్ కుమార్, ధూళుకుల కళ్యాణ్, నూకల కిరణ్, కన్నమనేని వినయ్, పెంద్యాల శివ, గున్నాల నవీన్, గొనె వినీత్, పందిర్లా వినీత్, చింద శ్రీనివాస్, లాగిశెట్టి దేవేందర్, ఉల్లి భాను, పొన్నాల వెంకటేష్, మల్లారపు మహేష్, కానబోయిన ప్రకాష్, ఎర్రుల మహేష్, వరుస రాకేష్, మూడవత్ తిరుపతి, సనత్ రెడ్డి, అనుదీప్, గంట చందు, మహ్మద్ సబ్బు, లాగిశెట్టి దేవేందర్, సాయికృష్ణ తేజ

**కార్యవర్గ సభ్యులు:** రుద్రోజు సాయితేజ, చెట్కూరి అరవింద్, కొప్పుల నవీన్, తాళ్లపెల్లి సాయికృష్ణ, సంబ్బు ప్రశాంత్, గోసకుల మధు, ఉదయ్ లు కమిటీల్లో ఎన్నికయ్యారు

# బిఆర్ఎస్ నేతకు నివాళి



**చొప్పదండి, ఆగస్టు10(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గడ్డం మోహన్ రెడ్డి (70)ఇటీవల అనారోగ్యానికి గురై చని పోగా భౌతిక కాయానికి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చట్టసభల్లో బీసీలకు సరైన
# ప్రాతినిధ్యం కల్పించాలి

**చొప్పదండిలో నిర్వహించిన ఓబీసీ**

**పోరుబాట పుస్తక ఆవిష్కరణ లో వక్తలు**



**చొప్పదండి, ఆగస్టు 10(ప్రజాజ్యోతి):** బీసీ లకు జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలని పలువురు వక్తలు కోరారు. ఆదివారం స్థానిక గీర్వాణి బి ఈ డి కళాశాలలో నిర్వహించిన సమావేశం లో పాల్గొని మాట్లాడారు.బీసీ లు అందరూ ఐకమత్యం తో కలిసి మెలిసి ఉండి రాజ్యాధికారం సాధించాలని కోరారు. ఓబీసీ ల ఐక్యత కోసమే సీనియర్ ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి 'ఓబీసీ పోరుబాట' అనే పుస్తకాన్ని రాశారని అన్నారు. ఓబీసీ లు అన్ని రంగాల్లో రాణించాలని ఇందుకు ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని సూచించారు. అనంతరం ఓబీసీ ల పోరుబాట పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు చిలుక రవీందర్, వాసాల రమేష్, తొటు మురళీ, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఇప్పనపెల్లి సాంబయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎలిగేటి తిరుపతి, నాయకులు మునిగాల సుధాకర్, ఎన్నం మనోహర్, నాగభూషణం, రాజేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

## రైతుకు రక్షణ దేశానికి భద్రత

## మన భద్రత మనకు రక్ష

**జగిత్యాల, ఆగస్ట్ 10, ప్రజాజ్యోతి:**ప్రతి సంవత్సరం ఆగస్ట్ 11న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం భారత వ్యవసాయ రంగానికి ఒక కీలక గుర్తింపుగా నిలుస్తోంది. ఈ రోజు కేవలం పురుగుల ప్రభావంపై అవగాహన కల్పించడానికే



కాదు, రైతులకు ఆత్మవిశ్వాసం కల్పించేందుకు, వ్యవసాయాన్ని సుస్థిరంగా మార్చేందుకు, దేశ ఆహార భద్రతను సంరక్షించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది.నులిపురుగులు పంటలపై పడే నష్టాలలో అత్యంత ప్రమాదకరమైనవి. రైతుల కష్టాలు ఈ పురుగుల వల్ల గణనీయంగా పెరుగుతున్నాయి. కోట్ల రూపాయల విలువ చేసే పంటలు నష్టపోవడం వలన దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం, పరిశోధనా సంస్థలు, రైతు సంఘాలు, విద్యార్థి వర్గాలు సమిష్టిగా చైతన్యంతో ముందుకు రావాలి.కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్, నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్, కృషి విజ్ఞాన్ కేంద్రాలు వంటి శాస్త్రీయ సంస్థలు రైతులకు శిక్షణ అందిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికలు, గ్రామ సచివాలయాలు, వ్యవసాయ విభాగాల ద్వారా బయోకంట్రోల్, సేంద్రీయ పురుగుమందుల వినియోగం, సున్నిత పద్ధతులపై అవగాహన కల్పిస్తోంది. నకిలీ పురుగుమందుల సరఫరా, అక్రమ వ్యాపారాలపై నూతన భారత న్యాయ సంహిత ప్రకారం కఠిన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఉంది. అధిక రసాయన వినియోగం వల్ల వాతావరణ కాలుష్యం, నీటి మాలిన్యం, పిండప్రాణులకు హాని జరుగుతోంది.ఈ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గ్రామస్థాయిలో రైతులు, విద్యార్థులు, మహిళలు, యువత పాల్గొనేలా చైతన్య ర్యాలీలు, పతాక ప్రదర్శనలు, నాటకాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రామీణ ప్రాంతాల్లో బహుళ భాషల్లో అవగాహన పత్రికలు, బహిరంగ ఉపన్యాసాలు, టెక్నాలజీ సహాయంతో మొబైల్ అప్లికేషన్లు అందుబాటులోకి తేవాలి. పంటల విషయంలో రైతు స్వయం నిర్ణయం తీసుకునేలా శిక్షణ అవసరం.ఈ దినోత్సవం వ్యవసాయ రంగాన్ని పురుగుల భయాల నుంచి విముక్తి కల్పించే ఉద్యమంగా మారాలి. ఇది కేవలం వ్యవసాయ ఘటన కాకుండా, దేశ భద్రతను పరిరక్షించే జాతీయ సంకల్పంగా అభివృద్ధి చెందాలి. రైతు విజ్ఞానం, ప్రజల సహకారం, ప్రభుత్వ చర్యలు కలిసొచ్చినపుడే పురుగులపై విజయం సాధించవచ్చు. కనుక ఈ ఆగస్ట్ 11న ప్రతి కుటుంబం, ప్రతి విద్యార్థి, ప్రతిరైతు ఆచరణాత్మకంగా ఈ దినోత్సవాన్ని గౌరవించాలి. రైతు రక్షణే దేశ రక్షణ అనే నినాదంతో ప్రతి మనసులో చైతన్యానికి బీజం వేయాలి. సురక్షిత వ్యవసాయం సమృద్ధి సమాజానికి పునాది.పేగుల్లో పురుగులు కారణాలు మరియు జాగ్రత్తలుమట్టిగోడకు వేసిన సున్నం, చాకుపీసులు, బలపాలు, బియ్యంలో మట్టిగడ్డలు వంటి పదార్థాలు తినడం, మూతపెట్టని లేదా సరిగా నిల్వ చేయని ఆహారం తినడం, పారిశుధ్య పద్ధతులు పాటించకుండా మలవిసర్జన చేయడం, శుద్ధి చేయని నీరు తాగడం, గోళ్లను కత్తిరించకపోవడం, ఉడికించని మాంసం లేదా ఆహారం తినడం, చెప్పులు లేకుండా తిరగడం వంటివి పేగుల్లో పురుగులు పెరగడానికి దారితీస్తాయి. పురుగుల రకాలునులిపురుగులు, కొంకి పురుగులు, కొరడా పురుగులు, బద్దె పురుగులు, ఎలికపాములు, దారపు పురుగులు, నీరుగడ్డ పురుగులు, మాంసపు పురుగులు వంటి అనేక రకాల పరాన్నజీవులు మన పేగుల్లో పెరుగుతాయి.సాధారణ లక్షణాలుమలద్వారం చుట్టూ దురద, ఆడపిల్లల్లో తెల్లబట్ట, మూత్రనాళంలో మంట, ఎక్కువసార్లు మూత్ర విసర్జన, శరీరమంతా దురదలతో కూడిన దద్దుర్లు, పొడిదగ్గు, ఉబ్బసం, కడుపునొప్పి, విరేచనాలు, నీరసం, రక్తహీనత, బరువు కోల్పోవడం, కాలేయం పెరగడం.గృహచికిత్సజిఉల్లిపాయ రసాన్ని తాజాగా తీసి మూడు నుంచి ఐదు చుక్కలను ఒక టీ స్పూన్ నీళ్లలో కలిపి రోజుకు రెండు నుంచి మూడు సార్లు తీసుకుంటే నులిపురుగులు నివారణ అవుతాయి.నులిపురుగులు ఉన్న పిల్లలు పోషకాహారం లోపం, రక్తహీనత, అలసట, శారీరక మానసిక అభివృద్ధిలో మందగమనం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. కనుక ముందస్తు జాగ్రత్తలు పాటించి, పిల్లలకు ఆరోగ్యకరమైన ప్రకాశవంతమైన భవిష్యత్తును అందించాలి.

# కోరుట్ల కోట బురుజుల రక్షణకై హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ తో మంతనాలు

## డాక్టర్ పేట భాస్కర్, చెన్న విశ్వనాథం

**కోరుట్ల ఆగస్ట్ 10 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
చారిత్రక నేపథ్యం వున్న కోరుట్ల కోట బురుజుల రక్షణకై అనేక రకాలుగా పోరాటాలు చేసినప్పటికీ లక్ష్యం నేరవేరడం లేదని ఇక న్యాయ పరమైన ఉద్యమాలకు శ్రీకారం చుట్టేందుకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి చంద్ర కుమార్ తో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, సిపిఐ నేత చెన్న విశ్వనాథం లు మంతనాలు జరిపారు.ఆదివారం కోరుట్ల ఐబి గెస్ట్ హౌస్ లో జస్టిస్ చంద్రకుకమార్ ను కలిసిన కోట బురుజుల పరిరక్షణ సమితి నాయకులు పేట భాస్కర్, చెన్న విశ్వనాథంలు బురుజు స్థలాలకు సంబంధించిన పూర్వాపరాలు తెలియజేశారు. మూడు ఎకరాల ఇరవై ఒక గుంటల గురుజు స్థలాల్లో అనేక ఆక్రమ నిర్మాణాలు జరిగాయాని పురావస్తు శాఖ పరిధిలో దాదాపు రెండు వందల పిట్లు దూరంలో వున్న జివోలను రియల్టర్లు కొందరు స్థానిక రాజకీయ పార్టీల నాయకులను మేనేజ్ చేసుకుని రద్దు చేయించారని ప్రస్తుతం బరుజుల పరిధిని పదిహేను పిట్లకు కుదించి జివో తెచ్చారని



వివరించి సంబంధిత పైల్లను అందించారు. ఈసందర్భంగా జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ బురుజులకు సంబంధించిన పూర్వాపరాలు అన్ని పరిశీలించినట్లు ఇది న్యాయ బద్ధమైన పోరాటమని ఇక్కడి ప్రజలకు అండగా తాను వుంటానని భవిష్యత్తులో పరిరక్షణ సమితి పక్షాన హైకోర్టు స్థాయి న్యాయ పోరాలకు సహకరిస్తామన్నారు.

# శ్రీ సూర్యదేవాలయం లో ఘనంగా పల్లకి సేవ ఉత్సవం

**జగిత్యాల, ఆగస్ట్ 10 ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణము లోని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య దేవాలయం లో 2025 ఆగస్ట్ 10 ఆదివారం (భానువాసరే ) రోజున శ్రావణ మాసం, శుక్ల పక్షం, పాడ్యమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య భగవానుని ప్రత్యేక దినం అయినఆదివారం రోజున ప్రత్యేక పల్లకి సేవను నిర్వహించారు హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని




ఆరాధించడం వల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం తదియపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారుఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, ధర్మకర్తలు భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్ మరియు ఉమాపతి,భాశెట్టి హరీష్, నూనె చక్రపాని, సత్యనారాయణ, రాజు, సాయి కృష్ణ, భాగ్య లక్ష్మి, సతీష్, సునీత,జనార్దన్ అర్చకులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల కు పెళ్లి చెయ్యలేని స్థితిలో తల్లితండ్రులు

## కుటుంబ సభ్యులపై సవాలక్ష అనుమానాలు దీనికి తోడు విపరీతమైన ధన పిచ్చి

## ఈ రోజుల్లో డబ్బు సంపాదించడం కంటే వారికి పెళ్లి జరగడం చాలా కష్టమైన విషయంగా మారింది

**జగిత్యాల, ఆగస్ట్ 10, ప్రజాజ్యోతి:**
నేటి ప్రపంచంలో నేడు పిల్లలని పెంచడం కంటే వారిని చదివించడం కంటే పిల్లలు ఉద్యోగాలు సంపాదించుకోవడం కంటే బాగా డబ్బు సంపాదించడం కంటే వారికి పెళ్లి జరగడం చాలా కష్టమైన విషయంగా మారిందిముఖ్యంగా మధ్యతరగతి ఎగువ మధ్య తరగతి వర్గాల్లో పిల్లల వివాహం ఒక విషమ పరిస్థితిగా మారింది దీనికి కారణం పిల్లల్లో వివాహం పై నిర్లక్ష్యమైన ధోరని ఒక కారణమైతే తల్లితండ్రుల కోరికలువివాహమైతే తమ పిల్లలు తమను బాగా చూసుకుంటారో లేదో అనే అనుమానం కాబోయే కోడలు అల్లుడు పై వాళ్ళ కుటుంబ సభ్యులపై సవాలక్ష అనుమానాలు దీనికి తోడు విపరీతమైన ధన పిచ్చిఇంకా వివరంగా చెప్పాలంటే డబ్బు ఆస్తులు ఎక్కువుంటే పిల్లలు ఎక్కువ సుఖపడతారనుకోవడం ఒక భ్రమఅదే నిజమైతే డబ్బున్న భార్య భర్తలు విడాకులు తీసుకోరు కదా!ఒక లెక్క ప్రకారం ఎక్కువగా విడాకులు తీసుకునేది ఎగువ మధ్య తరగతి భార్య భర్తలేడబ్బు తో ఒక మంచి వసతులతో కూడిన ఇల్లు కొనుక్కోగలం కానీ మనఃశాంతి కొనుక్కోలేంఅది కేవలం భార్యాభర్తల మధ్య ప్రేమ అనురాగం ఆప్యాయత ల మీద ఆధారపడి ఉంటుందిబ్యాంక్ బ్యాలెన్స్ ఆస్తులతో కడుపు నిండదుమంచి భోజనం వండిపెట్టే భార్య ను పొందిన భర్తే, అలాగే ఏ చెడు అలవాట్లు లేకుండా భార్యను అర్థం చేసుకుని ఆమె కష్టా ల్లో పాలు పంచుకునే భర్త ను పొందిన ఆ భార్యాభర్తలే నిజమైన అదృష్టవంతులుకృత్రిమ సౌకర్యాలు కపట ప్రేమలతో దుర్లభమైన జీవితం గడపవలసిఉంటుందిభార్య భర్తల మధ్య అనురాగం దాంపత్య జీవితాన్ని ఎన్ని లక్షలని విలువ కట్టగలం అది విలువ కట్టలేనిది ఊహించలేని మధురానుభూతులు సమ్మేళనంపిల్లలను కనాలనుకుంటే స్త్రీ పురుషులు 28 ఏళ్ళ లోపు వివాహం చేసుకోవాలి స్త్రీ కి 30 ఏళ్ళు దాటాక పిల్లలని కనడానికి ఆమె శరీరం సహకరించదు పైగా నారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లు అవుతుందిసరైన వయస్సులో పిల్లల్ని కంటే వాళ్ల ఆటపాటలు అమ్మమ్మ/నాయనమ్మ లేదా తాత గా చూసి మన జన్మ ధన్యం చేసుకోవచ్చుమాతృ భూమికి ప్రతి భార్య భర్త కనీసం ఇద్దరు పిల్లల్ని కానుకగా ఇవ్వాలి అప్పుడే ఈ హిందూదేశం స్థిరస్థాయిగ నిలబడుతుంది ప్రపంచ పఠం లో గుర్తింపు పొందుతుందిస్వార్థం ధన కాంక్ష వీడితే మనం మనపిల్లలు బాగుపడతాం
మన దేశం సుభిక్షంగా ఉంటుంది.మనం ఈ భారతావని లో పుట్టినందుకు ఈ విధంగా ఋణం తీర్చుకోవాలని ప్రతి యువత ఆలోచించి సరైన వయస్సులో వివాహం చేసుకోవాలిబి మల్లికార్జున దీక్షిత్ ఫ్యామిలీ కౌన్సిలర్ %ಂ% కౌన్సిలింగ్ సైకాలజిస్ట్
సెల్ 91333 20425

# ప్రతికూలతల్లో ప్రశాంతతే నిజమైన శక్తి


ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్
అధ్యక్షులు, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్రం
ట్రెజరర్, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్రం
ఐపిజిఏ ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత



**జగిత్యాల, ఆగస్ట్ 20, ప్రజాజ్యోతి:** జీవితం అనేది ఒక పొడవాటి నది ప్రయాణంలాంటిది. కొన్ని చోట్ల నీరు నెమ్మదిగా ప్రవహిస్తుంది అది ప్రశాంత క్షణాల ప్రతీక. మరికొన్ని చోట్ల ప్రవాహం ఉధృతంగా ఉప్పొంగుతుంది అది మన జీవితంలోని సవాళ్లు. ఈ ప్రయాణంలో పుట్టుక అనేది మొదటి అల, మరణం చివరి తీరమైతే, ఆ మధ్యలో ప్రతి మలుపు మనసుకు పాఠాలు నేర్పుతుంది, ఆత్మకు దిశ చూపుతుంది. జీవితం మనకు మంచి, చెడు, ఆనందం, బాధ అన్నీ అందిస్తుంది. గాలి తాకిన ప్రతి చెట్టు కొమ్మ దానికి తగిన మడతలు, పటుత్వం పొందినట్లే, మనిషి కూడా అనుభవాల గాలివానల్లో మలచబడతాడు. ప్రతి సంఘటన ఒక పాఠశాల, ప్రతి వ్యక్తి ఒక పాఠం, ప్రతి కష్టం ఒక గురువు. ఆ పాఠాలను మనం ఎలాంటి మనసుతో స్వీకరిస్తామన్నదే మన భవిష్యత్తును మలుస్తుంది. **గౌరవం వెనుక ఉన్న జాగ్రత్త:** గౌరవం, పదవి, గుర్తింపు ఇవి మనకు వెలుగుని ఇస్తాయి, కానీ వాటి వెనుక ఒక చిన్న నీడ ఉంటుంది. ఆ నీడే అహంకారం. అది మెల్లిగా మన మనసులోకి ప్రవేశించి, మన కృషితో కట్టుకున్న భవనం కూల్చివేస్తుంది. ఒక వృక్షం ఎంత ఎత్తుకు ఎదిగినా, వేర్లు బలహీనమైతే ఒక గాలి తాకిడికే పడిపోతుంది. అలాగే, మనిషి ఎంత ఎదిగినా వినయం లేకపోతే అతని ఎదుగుదల నిలకడగా ఉండదు. **నవ్వు మనసు తలుపు తాళం చెవి:** నవ్వు అనేది మానవ సంబంధాల మాధుర్యం. సహజంగా వచ్చే నవ్వు అనేది మనసు నుండి వెలువడే సూర్యకిరణం లాంటిది ఽ అది చీకటిని పారద్రోలుతుంది. ఒక చిన్న నవ్వుతోనే విభేదాలు కరుగుతాయి, హృదయాలు కలుస్తాయి. కానీ కృతిమ నవ్వు ముసుగే తప్ప, అది మనసును తాకదు. నిజమైన నవ్వు మన అంతరంగ సంతోషానికి ప్రతిబింబంకావాలి. **సంతోషంపంచుకుంటేపెరుగుతుంది:** పండుగలు, విజయాలు, పుట్టినరోజులు, విజయోత్సవాలు ఇవన్నీ మన జీవితానికి ఇచ్చిన పువ్వులు. వాటి పరిమళాన్ని మనలోనే దాచుకుంటే, కాలం గడిచే కొద్దీ అవి వాడిపోతాయి. కానీ వాటిని పంచుకుంటే, ఆ పరిమళం అంతకంతకు విస్తరిస్తుంది. ఒక దీపం వెలుగును మరొక దీపానికి పంచినట్లే, మన సంతోషం కూడా పంచుకుంటే రెట్టింపు అవుతుంది. **ప్రతికూలతలలో ప్రశాంతత:** కష్టాలు అనివార్యం. అవి సముద్రపు అలల్లాంటివి ఽ ఒక్కసారి గట్టిగా దెబ్బకొడతాయి, మరికొన్ని సార్లు మెల్లగా తాకుతాయి. అలాంటి సమయంలో మన మనసు భయంతో కంపిస్తే, మన ప్రయాణం కష్టమవుతుంది. కానీ ప్రశాంతంగా ఉంటే, సమస్యను సులభంగా ఎదుర్కొనే శక్తి వస్తుంది. కన్నీళ్లు రావడం సహజం, కానీ వాటిని వృథా చేయకుండా, వాటి వెనుక దాగి ఉన్న పాఠాన్ని గుర్తించడం తెలివి. **మార్పు భయమా? అవకాశమా:** తప్పు అలవాట్లను విడిచిపెట్టడం, కొత్త పంథాను అంగీకరించడం మొదట భయపెడుతుంది. కానీ ఆ భయాన్ని దాటితే, ఒక కొత్త ప్రపంచం మన ముందుకు వస్తుంది. వసంతం రాకముందు శిశిరం చెట్లను ఆకుల్లేకుండా చేస్తుందిబీ అలాగే, మార్పు పాతదాన్ని తొలగించి కొత్తదానికి స్థలం కల్పిస్తుంది. **గతం భారమైతే భవిష్యత్తు చీకటే:** గతపు తప్పులు, గాయాలు, చేదు జ్ఞాపకాలను మోస్తూ వర్తమానాన్ని జీవించడం అంటే భవిష్యత్తు తలుపులు మూసేయడమే. కాలం గడిచిపోతుంది, కానీ మనం ఆగిపోతాము. గతాన్ని విడిచిపెట్టి, ఈ క్షణాన్ని సద్వినియోగం చేసుకుంటూ గమ్యం వైపు అడుగులు వేయడం మన ధర్మం. **లక్ష్యం లేని జీవితం దారితప్పిన ఓడ:** గమ్యం లేని జీవితం, గాలికి వదిలేసిన ఓడ లాంటిది. ఎక్కడికి వెళ్తుందో, ఎప్పుడు చేరుతుందో తెలియదు. స్పష్టమైన లక్ష్యం ఉంటేనే మన దిశ స్పష్టమవుతుంది. ఆ గమ్యాన్ని చేరడానికి పట్టుదల, కృషి, సహనం అవసరం. ప్రయాణంలో తుఫాన్లు వస్తాయి, కానీ వాటిని అధిగమించే వారు మాత్రమే విజయ తీరాన్ని చేరతారు.

**జీవితం మనలోని బలహీనతలపై యుద్ధం:** జీవితం అనేది యుద్ధభూమి. కానీ ఇది ఇతరులను ఓడించడానికి కాదు. మనలోని బలహీనతలు, ప్రతికూల ఆలోచనలు, చెడు అలవాట్లను జయించడానికి. ఈ యుద్ధానికి ఆయుధాలు వినయం, సహనం, దయ, ధైర్యం, పట్టుదల. వీటితో జీవితం గడిపే వారు మాత్రమే నిజమైన శక్తివంతులు. **ప్రతికూలతలలో కూడా ప్రశాంతంగా:** ఉండగలిగినవారు మాత్రమే అసలైన బలవంతులు. ఎందుకంటే ప్రశాంతత అనేది బలహీనత కాదు అది బలానికి పరాకాష్ట. గాలి బలంగా వీచినా, వేర్లు బలంగా ఉన్న చెట్టు మాత్రమే నిలబడగలదు. అలాగే, జీవన గాలివానల్లో నిలబడటానికి మన అంతరంగ ప్రశాంతతే ప్రధాన శక్తి

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్,ఆగస్టు10, (ప్రజాజ్యోతి) :** జగిత్యాల పట్టణంలోని 19 26 27 వార్డులలో 50 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు మెట్టబట్టి, గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, డిఈ వరుణ్,ఏఈ లు అనిల్ శరన్ ,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,బాలే శంకర్,కౌన్సిలర్లు నారాయణ రెడ్డి ,రజీ,షకీల్,రంగు మహేష్ ,రామకృష్ణారెడ్డి, ఖాజిం అలీ,రహీం , గౌస్, పూర?న్, జాఫర్, అంజాద్, ఫారూఖ్,జిలానీ, మునీర్,అహమ్మద్,మాజీ కౌన్సిలర్ లు,పట్టణ నాయకులు ,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల,ఆగస్టు 10, (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం తాటి పెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు ,ఎల్లారెడ్డి,బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి, నాదెం శంకర్,బక్కశెట్టి అంజన్న, బోలీశెట్టి గంగారెడ్డి, నీరటిగంగారెడ్డి,మల్లారెడ్డి,మహేశ్వర్ రావు,రాజేశ్వర్ రెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్,డిఈ లు మిలింద్ రామారావు,ఎంపీవో రవి బాబు,గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అవగాహన సదస్సు

## విశ్రాంతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్




**కోరుట్ల ఆగస్ట్ 10 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలోని సి.ఎన్.ఆర్, కళా భవనంలో వామపక్షాలు, పులే అంబేద్కర్, మైనార్టీ , ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. భారతరాజ్యాంగం ప్రస్తుతం పరిస్థితి గురించి ఈ దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును స్వాధినియోగం చేసుకోవాలి, ఓటు ను అమ్ముకోవద్దని రాజ్యాంగం పేదల ప్రజల పక్షన అమలుకు పూనుకుంటుంది , సమా సమాజం కై దేశ ప్రజలు సిద్ధం కావాలని జస్టిస్ బి. చంద్రకుమార్,పిలుపునిచ్చారుమానవ హక్కులు ఈ దేశంలో భారత రాజ్యాంగం కల్పించింది, మన హక్కులను కాపాడుకుంటూ రాజ్యాంగం మనకు దోపిడిని అరికట్టి మహిళా రక్షణను కల్పించింది, మతం లేకుండా కూడా ఉండవచ్చు, స్వేచ్ఛ మతంగా జీవించవచ్చు అని రాజ్యాంగంలో ఉందని మానవ వికాస్ వేదిక రాష్ట్ర కార్యదర్శి డి.హనుమంతరావు, తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెన్న విశ్వనాథం ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జి. తిరుపతి నాయక్, సిపిఐ(ఎమ్.ఎల్) చింత భూమేశ్వర్ , భారత్ బచావో జిల్లా కార్యదర్శి పి నారాయణ, ఎ.ఐ.ఎఫ్.టీ. యూ జిల్లా కార్యదర్శి లక్ష్మక్క , పియూసిఐ భీమయ్య, టీపీజేసీ, జిల్లా నాయకుడు పొన్నం రాజమల్లయ్య , అంబేద్కర్ యువజన సంఘం జేఏసీ పేట భాస్కర్, వడ్డెర వృత్తి సంఘం జిల్లా కార్యదర్శి కుంచం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల ఆగస్ట్ 10 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణానికి చెందిన తాజా మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం సతీమణి ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకోగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదివారం ఆమెను పరామర్శించారు. అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకుని, సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ సంఘ లింగం ఇటీవల అనారోగ్యానికి గురి కాగా, కోరుట్ల పట్టణంలోని సంఘ లింగం స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, ఏలేటి మహిపాల్ రెడ్డి, ఎంబేరి సత్యనారాయణ, సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



సైదాపూర్, ఆగస్టు 10, ప్రజాజ్యోతి : మండలంలోని అమ్మను గుర్తి గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పులు, శివశక్తుల తో బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా పోచమ్మ దేవాలయం వద్దకు వెళ్లి గ్రామ ప్రజలు ముక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకనే

## కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 10

కాల్వ శ్రీరాంపూర్ మండలం లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఎంతో కొంత ఆదరణ ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో నే ప్రజలలో వ్యతిరేకత మొదలైంది గత టిఆర్ఎస్ పార్టీ ఎన్నికలు నిర్వహించలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలు నిర్వహిస్తారని అందరూ అనుకున్నారు కాంగ్రెస్ పార్టీ సైతం అధికారంలోకి వచ్చిన తర్వాత టిఆర్ఎస్ పార్టీ వైఖరినే అవలంబించడంతో రోజురోజుకు ప్రభుత్వంపై ప్రజలు నమ్మకాన్ని కోల్పోతున్నారు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో సర్పంచులు లేక రాజులే క ప్రత్యేక పాలనలో గ్రామపంచాయతీలకు నిధులు రాక కనీస వసతులు ఏర్పాటు చేయలేక అధికారులు ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ను అనుభవిస్తున్నారు అభివృద్ధికి ఆ మెడ దూరంలో కొట్టుమిట్టాడుతున్నాయి కొట్టుమిట్టాడు తున్నాయి రాజులేని తండాలుగామారాయి ఎంపిటిసిలు జెడ్పిటిసిలు లేక మండల వ్యవస్థ హస్తవ్యస్తంగా తయారయింది ప్రజలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హస్తహణం వ్యక్తం చేస్తున్నారు సొంత పార్టీ కార్యకర్తలు నాయకులే కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారు. ఇదే తంతు కొనసాగితే బిఆర్ఎస్ పార్టీకి ప్రచారం లేకుండానే పార్టీ రాబోవు ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## బీసీ లను నమ్మించి మోసం చేశారు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ఎస్సారెస్పీ లో 55టీఎంసీ ల నీళ్లు మాత్రమే ఉన్నాయి**

**బిసి రిజర్వేషన్ సభ ఈ ఆగస్టు 14 నాడు కరీంనగర్ లో జరగనుంది**



**జగిత్యాల టౌన్,ఆగస్టు 10, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బీసీ లను నమ్మించి మోసం చేశారు.42%రిజర్వేషన్ రాష్ట్ర పరిధిలో లేదు, కేంద్ర పరిధిలోని అంశం, 9వ షెడ్యూల్ లో చేరిస్తేనే అమలు బిసి ల ఓట్లు కొల్లాగొట్టడం కోసం శాసనసభ తీర్మానం, మంత్రి వర్గ సమావేశము, ఆర్డినేన్స్, గవర్నర్ దగ్గరకు పంపడం కేంద్రంకు పంపడం ఆమోదం లభించని పరిస్థితి అందరికి తెలుసు .సీఎం, మంత్రులు అందరు ఢిల్లీ లో ధర్నా చేస్తూ మేము ప్రయత్నం చేసినం.రాహుల్ గాంధీ ప్రధాని అయిన తర్వాత బి సి రిజర్వేషన్ సాధిస్తాం అని చెప్పడం విడ్డురంగా ఉంది.బిసి ల కోసం బిఆర్ యస్ పార్టీ చిత్తశుద్ధితో ఉంది.బి సి రిజర్వేషన్ పై బి ఆర్ యస్ పార్టీ ఈ ఆగస్టు 14నాడు కరీంనగర్ లో నిర్వహిస్తున్న సమావేశము కేటీఆర్ రానున్నారని జగిత్యాల జిల్లా నుండి వేలాదిగా తరలి వెళ్ళానున్నామని తెలిపారు.వర్షాలు లేవు, రిజర్వాయర్ల లో నీళ్లు అడగంటిన పరిస్థితి ఎస్సారెస్పీ లో 55టీఎంసీ ల నీళ్లు మాత్రమే ఉన్నాయి 9,65,000 ఎకరాల ఆయకట్టుకు 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉందని, ఎస్సారెస్పీ ఫేజ్ 1కింద లక్షలాది ఎకరాల్లో రైతులు పంటలు నార్లు వేసిన వారికి నీళ్లు అందిస్తారని.రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో రైతులకు సకాలంలో ఎరువులు అందించమని, రైతు బంధు, రుణమాఫీ చేశామని పేర్కొన్నారు.600మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, మిడ్ మానేరు, యల్ యం డి, మల్లన్న సాగర్, ఎస్సారెస్పీ రిజర్వాయర్ లో నీళ్లు లేవని పేర్కొన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ది తో అందరికి న్యాయం చేయాలనీ పేర్కొన్నారు.కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19నెలలు అబద్దపు హామీలతో గద్దెనెక్కి బి సి రిజర్వేషన్ 42% సాధిస్తామని ఢిల్లీలో ధర్నా చేపట్టి ఇందిరా గాంధీ కుటుంబాన్ని పొగడటం మోడీని తిడుతూ మిమ్మల్ని ఒక మాట తిడుతూ ఏమి అనుకోవద్దు అన్నట్టు ఉంది :ఈ సీఎం వ్యవహారం ఎదో ఒక వ్యవహారంతో పబ్బం గడపడం బీసీ లను మోసం చేస్తూ కేసీఆర్ ని తిట్టడం బంద్ చెయ్.తిట్టడం వల్ల జీరో అయిపోతున్నావ్.బి ఆర్ యస్ బిసి రిజర్వేషన్ సభ ఈ ఆగస్టు 14 నాడు కరీంనగర్ లో జరగనుందని తెలిపారు.దావ వసంత సురేష్ మాట్లాడుతూ సిట్ల కోసం, ఓట్ల కోసం దేవుళ్ళ మీద ఒట్టు పెడుతూ అమలు కానీ హామీలు ఇచ్చినరని కేసీఆర్ హయాంలో బీర్పూర్ రోళ్లవాగు ప్రాజెక్టు ను కొప్పుల ఈశ్వర్ ,అప్పటి ఎంపీ కవిత, అప్పటి మంత్రి హరీష్ రావు సహకారంతో ఆధునికరించి.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉన్న దీన్ని పట్టించుకోలేదని గోదావరి పరివాహక ప్రాంతమైన రైతులకు నీళ్లు లేని పరిస్థితి నార్లు ముదిరిపోతున్నాయని ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్ కాపీ లు, కొలతలు ప్రకారం నిబంధన్లు,రాజీవ్ యువ వికాసం బడ్జెట్ లో డబ్బులు లేవని.స్థానిక సంస్థల ఎన్నికల కోసమే.బీసీ ల పై కపట ప్రేమ అని, కామారెడ్డి డిక్లరేషన్ బీసీ లంటే చిన్న చూపని ఏద్దేవా చేశారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు ఓరుగంటి రమణ రావు, జవ్వాజి ఆది రెడ్డి, హరీష్ కల్లూరి, అల్లాల రాజేశ్వర్ రావు,చందా సాయి తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లోనే దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**నిందితుడిని అరెస్ట్ చేసి, సొత్తును స్వాధీనం**

**సీసీ కెమెరాల ప్రాముఖ్యతను చాటిచెప్పిన ఘటన - ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ పిలుపు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఆగస్టు 10:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగిన ఒక దొంగతనం కేసును కేవలం 24 గంటల్లోనే ఛేదించి, నిందితుడిని చాకచక్యంగా పట్టుకుని, దొంగిలించబడిన పూర్తి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

**వివరాలు**

తేది 08-08-2025న రామకృష్ణాపూర్‌లోని పద్మావతి కాలనీకి చెందిన మేకల రాజయ్య, తన నూతన గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి వరలక్ష్మి వ్రతం జరుపుకున్నారు. అదే రోజు రాత్రి 11:00 గంటల సమయంలో నిద్రకు ఉపక్రమించగా, మరుసటి రోజు ఉదయం (09-08-2025) 03:00 గంటలకు లేచి చూసేసరికి, బ్యాగులో ఉంచిన సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో వెంటనే బాధితుడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఈ కేసు యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఐపీఎస్., ఉత్తర్వుల ప్రకారం, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో దర్యాప్తును ముమ్మరం చేశారు. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, మరియు సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్, శ్రీమతి లలిత తమ సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా, దొంగతనం జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తేది 10-08-2025న అమ్మాగార్డెన్ ఏరియాలోని సీసీ ఫుటేజీని పరిశీలించగా, అదే వ్యక్తి అక్కడ కనిపించడంతో పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసులను చూసిన నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా, బృందాలు అతడిని చాకచక్యంగా పట్టుకున్నాయి. అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా, దొంగిలించబడిన బంగారు ఆభరణాలు లభ్యమయ్యాయి.విచారణలో నిందితుడు తేది 09-08-2025న పద్మావతి కాలనీలో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. దొంగిలించిన బంగారాన్ని అమ్మేందుకు వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపాడు.

**నేరస్తుడి వివరాలు:**

పేరు: జాడి సురేష్, తండ్రి పేరు: బాపుజీ, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: నేతకాని,నివాసం: రాజీవ్ నగర్, మంచిర్యాల.

**పూర్వ నేర చరిత్ర:**

నిందితుడిపై గతంలో (05) కేసులు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. పోలీసులు నిందితుడి వద్ద నుండి పూర్తి సొత్తు అయిన 13 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, అతడిని గౌరవ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

**ప్రతి ఇంటికి సీసీ కెమెరా తప్పనిసరి**

**- బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్**

ప్రతి ఇంటికి సీసీ కెమెరా పెట్టుకోవాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు. ..... "ఈ కేసును ఇంత త్వరగా ఛేదించడంలో సీసీ కెమెరాల ఫుటేజ్ అత్యంత కీలక పాత్ర పోషించింది. నేరాల నియంత్రణలో, నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహాయపడతాయి. ప్రజలు తమ నివాస గృహాలు, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇది మీ భద్రతకే కాక, సమాజ భద్రతకు కూడా దోహదపడుతుంది. సీసీ కెమెరాలు దొంగలకు




నిరోధకంగా పనిచేస్తాయి మరియు నేరం జరిగినప్పుడు అమూల్యమైన సాక్ష్యంగా ఉపయోగపడతాయి. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, తమ పరిసరాలను సురక్షితంగా మార్చుకోవాలి" అని ఆయన ప్రజలను కోరారు.

కేసును 24 గంటల్లో ఛేదించి, అత్యంత ప్రతిభ కనబరిచిన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్, లలిత, హెడ్ కానిస్టేబుళ్ళు హేమసుందర్, సత్తయ్య, మరియు సిబ్బంది జంగు, రాము,రాజేశ్వర్ రావు, వెంకటేష్, రాకేష్, మహేష్, మరియు సీసీఎస్ కానిస్టేబుళ్ళు సతీష్, శ్రీనివాస్‌లను ఏసీపీ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేశారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**జగిత్యాల,ఆగస్టు 10, (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం తాటి పెల్లి గ్రామంలో 27 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఇటీవల 6 లక్షలతో వేసిన త్రాగునీటి పైప్లైన్ ను ప్రారంభించిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్.అంతకు ముందు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు ,ఎల్లారెడ్డి,బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి, నాదెం శంకర్,బక్కశెట్టి అంజన్న, బోలీశెట్టి గంగారెడ్డి, నీరటిగంగారెడ్డి,మల్లారెడ్డి,మహేశ్వర్ రావు,రాజేశ్వర్ రెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్,డిఈ లు మిలింద్ రామారావు,ఎంపీవో రవి బాబు,గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్




**జగిత్యాల టౌన్,ఆగస్టు 10, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 13 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.అనంతరం ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్ నాయకులు సత్తి రెడ్డి ఆసుపత్రి సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ కు సన్మానం

**కోరుట్ల ఆగస్టు 10 ప్రజాజ్యోతి ప్రతినిధి:**జగిత్యాల జిల్లా కోరుట్ల గణేశ




నవదుర్గ మండలి నూతన అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు కటుకం గణేష్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం రోజున ఘనంగా సన్మానించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కటుకం గణేష్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.కటుకం గణేష్ మున్ముందు మరెన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, వెంకటేశ్వర దేవాలయం చైర్మన్ యతిరాజం నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జింధం లక్ష్మీనారాయణ, పుప్పాల ప్రభాకర్, కటుకం దివాకర్, దశరథం, ఎంబేరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ దాడికి ముందే జాగ్రత్తలు ఆరోగ్యానికి అప్రమత్తతే రక్షణ!

**డా. బొద్దున నిఖిల్ చంద్ర.**

## వైరస్ వ్యాధులపై విజయం సాధించాలంటే ప్రజా అవగాహనే ఆయుధం




**జగిత్యాల, ఆగస్ట్ 10, ప్రజాజ్యోతి:** డెంగ్యూ అనేది ప్రాణాంతకమైన వైరల్ వ్యాధి. ఇది డెంగ్యూ వైరస్ అనే సూక్ష్మజీవి ద్వారా కలుగుతుంది. ఈ వైరస్ వ్యాప్తికి మూలకారణం ఐడిస్ ఈజిప్టై అనే ప్రత్యేక రకం దోమ. ఇది తెల్లటి చారలతో నల్లటి వర్ణాన్ని కలిగి ఉంటుంది. ఇది సాధారణంగా ఉదయం మరియు సాయంత్రం వేళల్లో చురుకుగా ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలంలో తీపి నీటి నిల్వలు పెరిగే కారణంగా, ఈ దోమలు విస్తరిస్తూ డెంగ్యూ వ్యాధి వ్యాప్తికి దోహదపడతాయి అని డా. నిఖిల్ చంద్ర బొద్దున వివరిస్తూ ఈ క్రింది సూచనలు పాటిస్తూ ఉంటే ఆరోగ్యం గా ఉంటాము అని తెలిపారు.**వ్యాధి వ్యాప్తి విధానం:**దోమల చుట్టూ మరణం తిరుగుతోంది!డెంగ్యూ వైరస్ బారిన పడిన వ్యక్తిని కాటేసిన దోమ, ఆరోగ్యవంతుడిని కాటేసినపుడు, ఆ వైరస్ అతనికి వ్యాపిస్తుంది. ఇది గాలి, తాకడం, ఆహారం ద్వారా వ్యాపించదు. కేవలం వైరస్ ఉనికిలో ఉన్న రక్తాన్ని దోమ ద్వారా పంచుకునే మార్గమే ప్రమాదకరం. అందుకే ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో దోమలు ఉత్పత్తి కాకుండా చర్యలు తీసుకోవాలి.**లక్షణాలు :**నిర్లక్ష్యం అంటే ప్రాణాల పతనంమొదటిగా అధిక జ్వరం 102ఓ డిగ్రీస్ %– 104ఓ% డిగ్రీస్, శరీర నొప్పులు, కీళ్ల నొప్పులు, కళ్ల వెనుక నొప్పి, తలనొప్పి, వాంతులు, వాపు, ఎర్రరంగు చర్మపు మచ్చలు, కొందరికి ముక్కు, దంతాల నుండి రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ప్లేట్లెట్ల సంఖ్య తీవ్రంగా తగ్గడం అత్యంత ప్రమాదకర పరిస్థితిని తలపరచుతుంది. మళ్ళీ, ఇది డెంగ్యూ హేమోరాజిక్ ఫీవర్గా మారి రక్తస్రావం మరింత పెరిగితే, డెంగ్యూ షాక్ సిండ్రోమ్కు దారి తీస్తుంది. ఇది ప్రాణాంతక దశ!**నివారణే నయం:**వ్యాధికి ముందు జాగ్రత్తే ఆశ్రయంఒకసారి వ్యాధి సోకాక చికిత్స కంటే ముందే జాగ్రత్త తీసుకోవడం మెరుగైన మార్గం. ఇంటి ఆవరణలో, చుట్టుపక్కల నీరు నిల్వ కాకుండా చూసుకోవాలి . డ్రములు, కూలర్లు, ఫ్లవర్‌పాట్స్, గుంటలు ఇవన్నీ ప్రతి వారం శుభ్రపరచాలి. ప్రతి ఆదివారం డ్రై డేగా పాటించి తీపి నీటిని పూర్తిగా తొలగించాలి. దోమలను నివారించేందుకు సంపూర్ణ దుస్తులు ధరించడం, దోమతెరలు, వేపాకుల పొగ, దోమతినే మెషిన్లు వాడటం అవసరం.**వ్యక్తిగత జాగ్రత్తలు:**మన ఆరోగ్యానికి మనమే కాపలాదారులుడెంగ్యూ కాటుకు గురైతే, తక్షణమేవైద్యుని సంప్రదించాలి. తమంతట తామే మందులు వాడరాదు. ముఖ్యంగా యాస్పిరిన్, ఐబుప్రోఫెన్ వంటివి వాడితే రక్తస్రావం ముప్పు పెరుగుతుంది. నీరు, కొబ్బరినీళ్లు, మజ్జిగ, పండ్లరసాలు వంటి ద్రవాలు తరచుగా తీసుకోవాలి. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడం అవసరం. ప్లేట్లెట్లు తగ్గినపుడు అవసరమైతే రక్తదానం కూడా తీసుకోవాలి కానీ వైద్య సూచనల ప్రకారమే వాడుతూ ఉండాలి**ప్రజా భాగస్వామ్యం** :సమాజమే రక్షణగడ్డప్రతి ఇంటి యజమాని, ప్రతి విద్యార్థి, ప్రతి ఉద్యోగి తన పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి. పాఠశాలలు, ఆసుపత్రులు, మార్కెట్లు, దేవాలయాలు వంటి చోట్ల మరింత శ్రద్ధ అవసరం. పిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు వంటి బలహీన వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ప్రభుత్వ ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాలుపంచుకొని “నా ప్రాంతం నా బాధ్యత” అనే భావాన్ని ప్రతి పౌరుడు స్వీకరించాలి.**మూఢనమ్మకాల వద్దు** : శాస్త్రీయమైన చికిత్సే మార్గండెంగ్యూ వచ్చినపుడు మూఢనమ్మకాలను నమ్మడం, అర్ధసత్యమైన స్థానిక పరిష్కారాలను అనుసరించడం ప్రాణాలకే హానికరం. ఇంట్లో నాటుమందులు, వూరి పెద్దలు చెప్పిన చికిత్సలు కాకుండా, ప్రభుత్వ ఆసుపత్రులు లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యుల సలహాతోనే చికిత్స తీసుకోవాలి.**సమాజ ఆరోగ్యానికి సవాళ్లు** :ప్రతి మనిషిలో మార్పే మార్గంఈ రోజు మనం డెంగ్యూతో పోరాడితే రేపు ఇతర వైరస్ వ్యాధులు ముప్పు తెచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వల తొలగింపు, దోమ నివారణ, ప్రజల్లో అవగాహన పెంపు ఇవన్నీ ఒక సమిష్టి కార్యక్రమంగా మారాలి. ఇది ప్రభుత్వ బాధ్యత కాదు ఇది మనందరి బాధ్యత.డెంగ్యూ దాడి కంటే ముందు మన జాగ్రత్తలు మానవతా రక్షణకు ఆయుధాలుగా నిలుస్తాయి. “రోగం వచ్చిన తర్వాత మందులు కన్నా... ముందే జాగ్రత్తలు మంచివి” అనే నీతి వాక్యం మనందరి జీవితాలలో నిలిచిపోయేలా ఉండాలి. ప్రతి పౌరుడు “నా ఇంటి ముందు నీరు ఉండకూడదు %–% నా ప్రాంతంలో దోమలు ఉండకూడదు” అనే బాధ్యతతో ముందుకు సాగాలి. అదే నిజమైన ఆరోగ్యసంకల్పం %–% అదే ప్రజబాధ్యత.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్నా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల,ఆగస్టు 10, (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి గత దశాబ్ద కాలం గృహ నిర్మాణ కార్యక్రమం పూర్తిగా స్తంభించిపోయింది.ఒక విధంగా గృహ నిర్మాణ శాఖను రద్దు చేశారు.ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో 2004 -2014 మధ్యకాలంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా స్యాచిరేషన్ ప్రాతిపదికన ఇల్లు లేని వంటి పతి నిరుపేదను ఒక ఇంటివారిని చేయాలని లక్ష్యం తో రాజకీయాలకు అతీతంగా గృహ నిర్మాణ కార్యక్రమం చేపట్టాం.మళ్లీ ఈరోజు రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రాతిపదికన ఇల్లు లేని నిరుపేదలు ఎవరైనా వారిని గుర్తించి పెరిగిన విలువలకు అనుగుణంగా ప్రతి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయబడే విధంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల నిర్మాణం మొదటి విడతగా తొలి దశలో చేపట్టాం.రాష్ట్రంలో దాదాపు 4 లక్షల పైచిలుకు ఇండ్ల నిర్మాణాలు చేస్తున్నాం.దశలవారీగా రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం రాష్ట్రం లోపల ఇల్లు లేని నిరుపేద వర్గాలు ఎవరూ లేకుండా అందరిని ఒక ఇంటి వారిని చేయాలని లక్ష్యంతోని రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం ఆనాడు ఏ ఇందిరమ్మ తల్లి సమాజంలో ఇల్లు లేనటువంటి నిరుపేదలు ఎవరు ఉండకూడదని గ్రామ గ్రామాన స్థలాలు సేకరింపచేసి గృహ నిర్మాణ కార్యక్రమం చేస్తున్నాం.ఈరోజు అదే విధంగా ఇల్లులేని నిరుపేద వర్గాల వారి అందరికీ కూడా 5 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణ కార్యక్రమం చేపట్టబడే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టబడడం అందులో భాగంగానే చలిగల్ గ్రామంలో ఇంటి నిర్మాణ కార్యక్రమానికి భూమి పూజ చేశారు.లబ్ధిదారులు అందరు కూడా 400 గజాల నుండి 600 గజాల లోపు చేసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్ చలిగళ్ గ్రామంతో పాటు రూరల్ మండలం లో ప్రధానంగా బాధ్యతలు తీసుకొని నిరుపేద వర్గాల వారందరికీ అండగా నిలిచే విధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాన్ని అమలు చేయబడే విధంగా ప్రయత్నం చేస్తున్నందుకు అభినందిస్తున్నాను వారికి తోడుగా నిలుస్తున్న పెద్దన్న కి వెంకన్న కి అందరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.గ్రామ పంచాయతీ కార్యదర్శులు కూడా చాలా బాగా పని చేస్తున్నారు లబ్దిదారులకు సూచనలు ఇస్తూ వారికి తోడుగా నిలుస్తున్నారు.